క్లుప్తంగా

కొండకర్ల పీఏసీఎస్ అధ్యక్షుడిగా అప్పలనాయుడు



నూతన అధ్యక్షుడు జాగారపు అప్పలనాయుడుతో వైఎస్సార్ సీపీ నేతలు

అచ్యుతాపురం: మండలంలోని కొండకర్ల పీఏసీఎస్ అధ్యక్షుడిగా జాగారపు అప్పలనాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటి వరకూ అధ్యక్షుడిగా పనిచేసిన గండి సన్యాసిరావు మృతి చెందడంతో ఆయన స్థానంలో జాగారపు అప్పలనాయుడును నియమించారు. ఈ మేరకు అప్పలనాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు వైఎస్సార్ సీపీ నాయకులు కోన బుజ్జి, దేశంశెట్టి శంకర్‌రావు, పిన్నమరాజు వాసు, ఎంపీటీసీ నాగేశ్వరరావు,కోట్ని శివ, కట్టమూరి శ్రీను తదితరులు అభినందనలు తెలిపారు.

నేడు అచ్యుతాపురం మండల పరిషత్ సమావేశం

అచ్యుతాపురం: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో సురేష్ కుమార్ తెలిపారు. ఎంపీపీ కోన సంధ్య అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మండల పరిషత్ సభ్యులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

వ్యవసాయ రంగానికి 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి



మునగపాక మెయిన్‌రోడ్డులో రాస్తారోకో చేస్తున్న రైతులు

మునగపాక: వ్యవసాయరంగానికి 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట మునగపాక మెయిన్ రోడ్డుపై రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. అనంతరం విద్యుత్ అధికారి గోపికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు ఆడారి మహేష్, దాడి ముసిలినాయుడు,టెక్కలి పరుశురాం, ఎస్.బ్రహ్మాజీ, దాడి శివ,దొడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



సీతారాములను దర్శించుకుంటున్న అనురాధ, భాస్కరరావు


దేవరాపల్లి: కాశీపురం రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపనోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సీతారాములవారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, మండల అధ్యక్షుడు బూరె బాబూరావు, ఉగ్రూకుల అప్పారావు, వాలేటి నాగరాజు, బండారు దేముడునాయుడు, దాసరి మంగునాయుడు, చలుమూరి చంద్రమోహన్, ఆదిరెడ్డి వెంకటరావు, అక్కునాయుడు తదితర్లు దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. మధ్యాహ్నం ఇక్కడ భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్త జనాన్ని విశేషంగా ఆకట్టుకున్నాయి.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు



పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న తహసీల్దారు పాపారావు

మునగపాక: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తహసీల్దార్ పాపారావు తెలిపారు. మండలంలోని తోటాడ పంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట డీటీ వినయ్,సర్పంచ్ దొడ్డి మంగవేణి,వైఎస్సార్ సీపీ నేత దొడ్డి కోటేశ్వరరరావు ఉన్నారు.



అభివృద్ధి పథంలో రాంబిల్లి

రూ.404.58 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు

ఒక్కో వ్యక్తికి మూడు, నాలుగు పథకాల్లో లబ్ధి

రాంబిల్లి: మండలం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. మండలం ఆవిర్భవించిన తరువాత ఇంతవరకు జరగనంతగా ఈ నాలుగున్నర ఏళ్లలో ప్రగతి సాధించింది. విద్య,వైద్య రంగాల్లో ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. పాదయాత్రలో ఇచ్చిన హామీలను సీఎం అయ్యాక వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిస్థాయిలో అమలు చేశారు. మండలంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందడంతో పాటు పలు అభివృద్ధి పనులు జరిగాయి. ఎటువంటి అక్రమాలకు తావులేకుండా అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, చేయూత తదితర పథకాల నగదును నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకే జమ చేస్తున్నారు. నాడు–నేడు పథకంలో పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేశారు. జగనన్న గోరుముద్ద పేరుతో నాణ్యమైన పోషకాహారంతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందజేస్తున్నారు. రాంబిల్లిలో రూ.1.6 కోట్ల వ్యయంతో అధునాతన సౌకర్యాలతో పీహెచ్‌సీని నిర్మించారు. రూ.60 లక్షలతో దిమిలిలో పీహెచ్‌సీ భవనాన్ని ఆధునికీకరించారు. ఈ రెండు పీహెచ్‌సీల్లోనూ ఇద్దరేసి వైద్యులను అందుబాటులోకి తీసుకువచ్చారు. పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉంచారు. సచివాలయ భవనాలు, ఆర్‌బీకేలు ఇతర ప్రభుత్వ భవనాలు, రోడ్లు నిర్మించారు.

మండలంలో సంక్షేమం, అభివృద్ధి పథకాల వివరాలు

అంశం	లబ్ధిదారులు	సొమ్ము(రూ.లో)
ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ)	92,185	261,21,83,759
పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ)	29,668	84,03,48,032
అభివృద్ధి పనులు	252	59,32, 84, 710
మొత్తం	1,22, 109	404, 58, 16,501

అర్హతే కొలమానం : టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలదే ఇష్టారాజ్యంగా ఉండేది. పథకాల కోసం నాయకుల చుట్టూ చెప్పులరిగేలా తిరగాల్సి వచ్చేది. కుటుంబానికి ఒక పథకం కంటే ఎక్కువ పథకాలు వచ్చేవి కావు. కానీ వైఎస్సార్‌సీపీ హయాంలో వలంటీర్ల ద్వారా అర్హులను గుర్తించి సచివాలయ పరిధిలోనే పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. దీంతో ఒకే కుటుంబంలో మూడు, నాలుగు పథకాలు అందుతున్నాయి. మండలంలో సుమారు 60వేల మంది జనాభా ఉండగా వీరిలో ఎక్కువ మందికి ఒకదాని కన్నా ఎక్కువ పథకాలు వర్తించాయి. ఇలా 1,22,100 మంది లబ్ధిదారులయ్యారు. మండలంలో దిమిలి గ్రామంలో 4,500 మంది జనాభా ఉంటే ఒక వ్యక్తికి ఒక పథకం కంటే ఎక్కువ పథకాలు వర్తించడంతో 9,748 మంది లబ్ధిదారులయ్యారు.



రూ.3వేలు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



రాంబిల్లిలో నిర్మించిన అధునాతన పీహెచ్‌సీ భవనం



రాంబిల్లిలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం

సంక్షేమం, అభివృద్ధి భేష్



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ఉన్నాయి. అక్రమాలు, అవినీతికి తావులేకుండా వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు. నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే నగదు జమ చేశారు. జగనన్న పాలన సంతృప్తి కరంగా ఉంది.

– దూళి అప్పారావు(బుజ్జి), హరిపురం

ఆరు పథకాలు అందాయి



మా కుటుంబానికి అమ్మ ఒడి, వాహనమిత్ర, రైతు భరోసా, పింఛన్ కానుకతో పాటు వైఎస్సార్ ఆసరా, కాపు నేస్తం పథకాలు అందాయి. మా అత్తకు ఆరోగ్యశ్రీలో వైద్య సాయం అందింది. ప్రభుత్వ సాయంతో పిల్లల చదువులు, కుటుంబపోషణకు ఇబ్బంది లేకుండా ఉంది. వ్యవసాయం చేస్తున్నాం. మా కుటుంబ అవసరాలు, ఆర్థిక ప్రగతికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అండగా ఉన్నాయి.

– ఎం.శేషుకుమారి, మామిడివాడ

రూ.404.58 కోట్లు ఖర్చు



మండలంలో గడిచిన నాలుగేళ్ల 9 నెలల కాలంలో రూ. 404,58,16,501 ఖర్చు చేయడం జరిగింది. మూడు, నాలుగు పథకాల్లో కూడా లబ్ధి పొందిన వారు ఉన్నారు. అందుకే మండలంలో మొత్తం సుమారు 60వేలు జనాభా ఉండగా ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనంతో పాటు అభివృద్ధి పనులు ద్వారా 1,22,100 మంది లబ్ధిదారులయ్యారు.

– వెంకటాచలం, ఎంపీడీవో రాంబిల్లి

గౌతమ బుద్ధుని విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన

ఎస్.రాయవరం: ప్రముఖ పర్యాటక కేంద్రమైన రేవుపోలవరం తీరం కొండపై గౌతమబుద్ధుని విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకుల సందర్శనకు తీరం, కొండపై ఆహ్లాదకరమైన వాతావరణ, పలు ప్రదేశాలు ఉన్నాయని చెప్పారు. తీరంలో లక్ష్మీ మాధవ స్వామి, షిర్డీసాయి ఆలయాలు, కొండపై శివపార్వతుల విగ్రహాలున్నాయని చెప్పారు. ఇప్పుడు ఇదే ప్రాంతంలో 15 అడుగుల బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మల్లే లోవరాజు, దూళి శ్రీనుబాబు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.



గౌతమ బుద్ధుని విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

టెన్త్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి



విద్యార్థినులకు సూచనలు ఇస్తున్న డిప్యూటీ డీఈవో అప్పారావు

కోటవురట్ల: టెన్త్ పరీక్షల్లో శతశాతం ఫలితాల సాధనకు, మెరుగైన విద్యా ప్రమాణాల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని డిప్యూటీ డీఈవో పి.అప్పారావు సూచించారు. స్థానిక కేజీబీవీని ఆయన బుధవారం సందర్శించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి నూరు శాతం మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. తల్లిదండ్రుల ఆశను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. ఎస్‌వో సరితాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా బాలచెంచమ్మ తల్లి తీర్థం



అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

రావికమతం: ప్రసిద్ధ చెందిన గర్నికం బాలచెంచమ్మతల్లి తీర్థం బుధవారం ఘనంగా జరిగింది. ముందెన్నడూ లేని విధంగా ఈసారి వేలాదిగా భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారిని ఈ ప్రాంతీయులు కొలుస్తుంటారు. వేకువజాము నుంచీ ఆలయం నుంచి మెయిన్ రోడ్డు వరకూ అర కిలోమీటర్ మేర బారులు తీరారు. అమ్మవారికి ప్రీతిపాత్రమైన చీరెలు, కొబ్బరికాయలు, అరటిగెలలు, చెరకు, ధాన్యం మూటలు, బెల్లపు దిమ్మెలు మొక్కుగా చెల్లించుకున్నారు. రావికమతం, కొత్తకోట ఎస్‌ఐలు, సిబ్బందితోపాటు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వలంటీర్లు బందోబస్తు నిర్వహించారు. తీర్థంలో ఏర్పాటు చేసిన భారీ లైటింగ్ ఎంతగానో ఆకట్టుకుంది. భారీ జెయింట్‌వీల్, రైలు మార్గం, సర్కస్ వంటివి పిల్లలకు మంచి వినోదాన్ని పంచాయి. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి పూజలు



పాటిపల్లి మోడల్ స్కూల్‌లో సరస్వతీ దేవి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న విద్యార్థులు



శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలో పూజలు చేస్తున్న విద్యార్థులు

రాంబిల్లి : మండలంలోని పలు పాఠశాలల్లో వసంత పంచమి సందర్భంగా బుధవారం సరస్వతీదేవికి విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. వసంత పంచమి విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

మునగపాక: విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని పాటిపల్లి మోడల్ స్కూల్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హీరాలాల్ కోరారు. టి.సిరసపల్లికి చెందిన సేవా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతీ దేవి విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హీరాలాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ పాలమరశెట్టి సాయిరాం, సంస్థ సభ్యులు ఆనంద్, వీర అప్పారావు,ఆళ్ల నాగేశ్వరావు,దాడి జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: వసంత పంచమి సందర్భంగా శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలలో జ్ఞాన ప్రదాయిని అయిన సరస్వతీ దేవిని భక్తి శ్రద్ధలతో పూజించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌కేజీ నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థుల పాల్గొని పూజలు చేశారు.

రాజశ్యామలాదేవిగా కనకదుర్గమ్మ

అనకాపల్లి : గవరపాలెం శతకంపట్టు కనకదుర్గమ్మ ఆలయంలో బుధవారం మాఘమాస పంచమిని పురస్కరించుకుని అమ్మవారికి ప్రధాన అర్చకులు భోగపురపు వెంకటరమణ (బాబు) ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు శ్రీ రాజశ్యామలాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

నేడు ఎస్.రాయవరంలో ఆసరా సంబరాలు

ఎస్.రాయవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న కల్యాణ మండపం ప్రాంగణంలో గురువారం ఆసరా సంబరాలు నిర్వహించనున్నట్టు ఐకేపీ ఏపీఎం శివప్రసాద్ తెలిపారు. ఆసరా పథకంలో నాల్గవ విడత కింద మండలానికి రూ.16.48 కోట్లు మంజూరైనట్టు చెప్పారు. ఈ మేరకు చెక్కు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా వైఎస్సార్‌సీపీ పాయకరావుపేట సమన్వయ కర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి పాల్గోనున్నట్టు ఏపీఎం చెప్పారు.

ఘనంగా గుండాల పైడితల్లమ్మ తీర్థం



గుండాల పైడితల్లమ్మ అమ్మవారు

రాంబిల్లి: ధార భోగాపురం గ్రామంలో బుధవారం గుండాల పైడితల్లమ్మ పేరంటాలు తీర్థ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏటా వసంత పంచమి రోజున ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తుంటారు. కిల్లాడ వంశస్థుల ఇలవేల్పుగా అవతరించిన ఈ పేరంటాలు తీర్థం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు. భజనలు, కోలాటాలు, తప్పెట గుళ్లు, తోడపెద్దు సేవ, చిడతలు వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.తాతబ్బాయి, శీరా అప్పలకృష్ణ, ఉరుకూటి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా బంద్

పాయకరావుపేట : పట్టణంలోని రాజుగారిబీడు, దుర్గాకాలనీ, ఇందిరాకాలనీ, అంబేడ్కర్ కాలనీ, లింగాల కాలనీ, రాజీవ్‌కాలనీ, దుర్గానగర్, శాంతినగర్, జగనన్న కాలనీ, పీఎల్‌పురాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ తెలిపారు. విద్యుత్ తీగలు మార్పడం, జంగిల్ క్లియరెన్స్ పనుల కోసం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైభవంగా సీతారాముల తీర్థ మహోత్సవం

కె.కోటపాడు: ఆర్లిలో సీతారాముల తీర్థ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి సీతారాములవారికి పూజలు చేశారు. సర్పంచ్ బోశెం సందీప్, మాజీ సర్పంచ్ బోశెం కృష్ణారావు, తదితరులు పూజల్లో పాల్గొన్నారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

జాతర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గ్రామ కమిటీ సభ్యులు

అనకాపల్లి : స్థానిక విజయరామరాజుపేట మరిడిమాంబ అమ్మవారి జాతరను ఈ ఏడాది ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ చైర్మన్ ఆళ్ల శివరాం సత్యనారాయణ చెప్పారు. అమ్మవారి ఆలయంలో బుధవారం జాతర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 22 నుంచి అమ్మవారి జాతరలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నేలవేషాలు, విద్యుత్ సెట్టింగ్‌లు ఏర్పాటు చేశామన్నారు. కోలాటం, చిడతలు, నేలడ్యాన్స్‌లు, అమ్మవారి ఊరేగింపు, ఆర్కెస్ట్రా ఏర్పాటు చేసే దిశగా ఇప్పటికే చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి పలకా రాము, వైస్ చైర్మన్ బొబ్బిలి అప్పారావు, కోశాధికారి పిట్ల బుద్దేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలి



ఎమ్మెల్యే రమణమూర్తిరాజును కలిసిన నాగులాపల్లి గ్రామస్తులు

మునగపాక: మండలంలోని నాగులాపల్లిలో నిర్మిస్తున్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి తన వంతుగా రూ.10 లక్షల విరాళం అందజేస్తున్నట్టు ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు తెలిపారు. బుధవారం నాగులాపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే రమణమూర్తిరాజును కలసి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆయన తన వంతు సహాయం అందిస్తానని చెప్పారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు మళ్ల ఉమామహేశ్వరరావు,వైస్ ఎంపీపీ చిందాడ దేవి,ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్, పెద్దలు యల్లపు వెంకట అప్పారావు, సింగర్ జామి అప్పలరాజు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బోరు పనులకు భూమి పూజ చేస్తున్న బొడ్డేడ ప్రసాద్

బోరు పనులకు భూమిపూజ

వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ కోరారు.ఆలయ నిర్మాణ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న బోరు పనులకు గురువారం ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 19న ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు కాండ్రేగుల జగ్గారావు,సూరిశెట్టి రాము,మొల్లేటి సత్యనారాయణ,కిష్టప్ప,వెలగా శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పూడిమడక రోడ్డులో ట్రాఫిక్ జామ్





పూడిమడక రోడ్డులో నిలిచిన వాహనాలు


మునగపాక: స్థానిక కృష్ణంరాజు కాలువపై ఉన్న బ్రిడ్జి పై భారీ వాహనం నిలిచిపోవడంతో పూడిమడక రోడ్డులో బుధవారం ట్రాఫిక్ జామ్ అయింది. అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వైపు వెళుతున్న భారీ లారీ సాంకేతిక లోపంతో నిలిచిపోయింది. దీంతో ఎదరుఎదురుగా వచ్చే వాహనాలు దారిపొడవున నిలిచిపోయాయయి.

ఈ మార్గంలో రాకపోకలు సాగించే ఉద్యోగులు, ఆటో డ్రైవర్‌లు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. స్థానికులు కలుగజేసుకుని ట్రాఫిక్‌ను అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

విద్యార్థినుల ప్రతిభకు అభినందనలు



విద్యార్థినులను అభినందిస్తున్న పూర్ణప్రియ, శేషగిరిరావు



విద్యార్థినులు తయారు చేసిన ప్రాజెక్టు

అనకాపల్లి : సిగ్నల్ వ్యవస్థ ద్వారా ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టవచ్చంటూ స్థానిక డైట్ కళాశాల విద్యార్థినులు ప్రాజెక్టు రూపొందించారు. బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని చల్లా లక్ష్మీ ఐశ్వర్య, సీఎస్‌డీ విద్యనభ్యసిస్తున్న పీవీకే ఉమా సుప్రజ సిగ్నల్ పడే ముందు దీనికి అమర్చిన బ్లింకింగ్ లైట్ల ద్వారా వాహన చోదకులు సులువుగా ప్రయాణం సాగించేలా ఈ పరికరాన్ని రూపొందించారు. ప్రమాదాల నివారణకు ఉపకరించే ఈ పరికరాన్ని రూపొందించిన ఇద్దరు విద్యార్థినులను ప్రాజెక్టు ఇంజినీర్ భమిడిపాటి శేషగిరిరావు, సీఈసీ విభాగాధిపతి డాక్టర్ పి.పూర్ణప్రియ, కళాశాల యాజమాన్యం కళాశాల ఆవరణలో బుధవారం అభినందించారు.